www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

సంపుటి - 2 సంచిక -226 మంగళవారం 29 అక్టోబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 - వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



### ముఖ్యమంత్రి నివాసం వద్ద
## భద్రతలో మార్పు

**బెటాలియన్ పోలీసుల ఆందోళన నేపథ్యంలో మార్పు**
**సీఎం ఇంటి వద్ద బెటాలియన్ పోలీసులను తప్పించిన సీఎం సెక్యూరిటీ వింగ్**
**వారి స్థానంలో ఆర్మ్ డ్ రిజర్వ్ సిబ్బందితో భద్రత**

హైదరాబాద్ అక్టోబర్ 28(ప్రజావినికిడి:
జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రతలో మార్పులు చేశారు. తెలంగాణలో కొన్ని రోజులుగా బెటాలియన్ పోలీసులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఇంటి వద్ద బెటాలియన్ పోలీసులను తప్పించారు. ముఖ్యమంత్రి నివాసం వద్ద బందోబస్తులో బెటాలియన్ పోలీస్ సిబ్బంది కూడా ఉంది. అయితే, సీఎం సెక్యూరిటీ వింగ్ తాజాగా వారిని తప్పించింది.
వారి స్థానంలో ఆర్మ్ డ్ రిజర్వ్ సిబ్బందితో భద్రతను కల్పించింది. ముఖ్యమంత్రి ఇంటికి మూడు వైపులా ఉన్న 22 మంది టీజీఎస్‌పీ సిబ్బందిని సీఎం సెక్యూరిటీ వింగ్ మార్చింది. వారి స్థానంలో ఆర్మ్ డ్ రిజర్వ్ సిబ్బందికి సీఎం భద్రతా విధులు అప్పగించింది.




# విద్యుత్ ఛార్జీల పెంపు లేదు

- ఇప్పుడున్న స్థిర చార్జీ రూ.10 యథాతథం
- 300 యూనిట్లు దాటితే స్థిరచార్జీ పెంచాలన్న సూచనకు నో
- హెచ్‌టీ కేటగిరీలోనూ పెంపు ప్రతిపాదనలు బుట్టదాఖలు
- చేనేత కార్మికుల హార్స్‌పవర్ రాయితీ రూ.10 నుంచి రూ.25కు పెంపు
- ప్రజాభిప్రాయానికి పెద్దపీట వేశాం
- విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ శ్రీరంగారావు వెల్లడి



హైదరాబాద్ అక్టోబర్ 28(ప్రజావినికిడి:
తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్‌సీ) రాష్ట్రంలోని సామాన్య వినియోగదారులకు భారీ ఊరటనిచ్చింది. కరెంట్ బిల్లు పెంపు ప్రతిపాదనను సోమవారం ఈఆర్‌సీ తిరస్కరించింది. 800 యూనిట్లు దాటితే ఫిక్స్ డ్ చార్జీలు రూ.10 నుంచి రూ.50 పెంచేందుకు అనుమతులు ఇవ్వాలని డిస్కమ్ లు ప్రతిపాదించాయి. సుదీర్ఘ చర్చల తర్వాత, ఈఆర్‌సీ డిస్కమ్‌ల ప్రతిపాదనను తిరస్కరించింది."అన్ని పిటిషన్లపై ఎలాంటి లాప్స్ లేకుండా వెల్లడించాలని నిర్ణయించింది. 40 రోజుల తక్కువ సమయంలో నిర్ణయం వెలువరిస్తున్నాం. విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితిగతులు, వినియోగదారులు, ప్రభుత్వ సబ్సిడీ దృష్టిలో పెట్టుకొని కమిషన్ నిర్ణయం తీసుకుంటుంది. ఎనర్జీ చార్జీలు ఏ కేటగిరిగిలో కూడా పెంచడం లేదు. స్థిర చార్జీలు రూ.10 యధాతథంగా ఉంటాయి.పౌల్ట్రీ ఫామ్, గోట్ ఫామ్‌లను కమిషన్ ఆమోదించలేదు. హెచ్‌టీ కేటగిరిలో ప్రతిపాదనలు రిజక్ట్ చేశాం. 132కేవీఏ, 133కేవీఏ, 11కేవీలలో గతంలో మాదిరిగానే ఛార్జీలు ఉంటాయి. లిఫ్ట్ ఇరిగేషన్‌కు కమిషన్ ఆమోదించింది. టైమ్ ఆఫ్ డేలో పీక్ అవర్‌లో ఎలాంటి మార్పు లేదు.రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటలకు నాన్ పీక్ ఆవర్‌లో రూపాయి నుంచి రూపాయిన్నర రాయితీ పెంచాం. చేనేత కార్మికులకు హార్స్ పవర్‌ను పెంచాం. హెచ్‌పీ 10 నుంచి హెచ్‌పీ 25కి పెంచాం. గృహ వినియోగదారులకు మినిమమ్ చార్జీలు తొలగించాం.గ్రిడ్ సపోర్ట్ చార్జీలు కమిషన్ ఆమోదించింది. ఆర్‌ఎస్పీ ఇవి కేవలం ఐదు నెలల వరకే ఉంటాయి. రూ.11,499.52 కోట్లు ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చింది. రూ.1,800 కోట్లు ప్రపోజల్స్ ఇచ్చారు. డిస్కంలు రూ.57,728.90 పిటిషన్ వేస్తే.. ఈఆర్సీ రూ.54,183.28 కోట్లు ఆమోదించింది' అని ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగారావు వెల్లడించారు.




### హైదరాబాద్ నగరంలో
## ఆంక్షలు

- ర్యాలీలు, ధర్నాలపై నిషేధం
- 144 సెక్షన్ విధింపు
- వచ్చే నెల 28వరకు అమలు

హైదరాబాద్ అక్టోబర్ 28(ప్రజావినికిడి:
హైదరాబాద్ నగరంలో నెలరోజులపాటు ఆంక్షలు విధిస్తున్నామంటూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉండటంతో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్ 28 సాయంత్రం ఆరు గంటల వరకు నెల రోజులపాటు నగరంలో సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు.

# ఇక భారత్‌లోనే విమానాల తయారీ

టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ
స్పెయిన్ ప్రధానితో రోడ్ షో
2లో.
లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ




### భారీగా ఐఏఎస్‌ల
## బదిలీలు




**ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి**
**రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నారాయణరెడ్డికి బాధ్యతలు**
**నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి నియామకం**
**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియామకం**

హైదరాబాద్ అక్టోబర్ 28(ప్రజావినికిడి:
తెలంగాణలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నారాయణ రెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియమితులయ్యారు.పురపాలక శాఖ డైరెక్టర్‌గా టీకే శ్రీదేవి, సీసీఎల్‌ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా మంద మకరందు, పర్యాటక శాఖ డైరెక్టర్‌గా జెడ్‌కే హనుమంతు బదిలీ అయ్యారు. దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా హనుమంతుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.రాష్ట్ర ప్రాధాన్య ప్రాజెక్టుల కమిషనర్‌గా శశాంక, ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌గా ఎస్.హరీశ్ బదిలీ అయ్యారు. విపత్తు నిర్వహణ శాఖ సంయుక్త కార్యదర్శిగా హరీశ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.ఆర్ అండ్ ఆర్, భూసేకరణ కమిషనర్‌గా వినయ్ కృష్ణా రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శిగా ఆయేషా మస్రత్, డెయిరీ కార్పోరేషన్ ఎండీగా కె.చంద్రశేఖర్ రెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఎస్.దిలీప్ కుమార్, ఎస్సీ అభివృద్ధి కార్పోరేషన్ ఎండీగా ఎస్.క్షితిజ, జీహెచ్‌ఎంసీ అర్బన్ ఫారెస్ట్రీ అదనపు కమిషనర్‌గా సుభద్రాదేవి, వికారాబాద్ డీఎఫ్‌ఓగా జి.జ్ఞానేశ్వర్‌లను బదిలీ చేశారు.రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ ఎండీగా కొర్రా లక్ష్మిని బదిలీ చేశారు. కొర్రా లక్ష్మికి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు అప్పగించారు. క్రీడాశాఖ సంచాలకులుగా సోనీ బాలదేవికి అదనపు బాధ్యతలు అప్పగించారు.



## ఏఎన్ఆర్ జాతీయ అవార్డు అందుకున్న చిరంజీవి...
2లో.

అమితాబ్ పాదాలకు నమస్కారం
అవార్డును ప్రదానం చేసిన అమితాబ్ బచ్చన్
మెగాస్టార్‌ను ఆలింగనం చేసుకున్న అమితాబ్
చిరంజీవికి శాలువా కప్పిన అమితాబ్



## రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు?
2లో.

11 నెలల పాలనలో అన్నీ మోసలే
నిరుద్యోగులకు భృతి లేదు..నియామకాలు లేవు
ఫీజు రియంబర్స్‌మెంట్..రైతు భరోసా ఏమ్యింది
ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది
రేవంత్ పాలనపై హరీష్ రావు మండిపాటు



## రాజ్ పాకాలలకు హైకోర్టులో ఊరట

- రెండు రోజుల వరకు అరెస్టు చేయొద్దని ఆదేశం
- దర్యాప్తునకు సహకరించాలని రాజ్ పాకాలకు సూచన

# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

హైదరాబాద్ అక్టోబర్ 28(ప్రజావినికిడి:
రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీకోణంలో ఆలోచించి కొనసాగించారు. కకాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు. పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడి స్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని అన్నారు. దర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు
చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు.

ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రో÷-డడెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని అన్నారు. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు.

# రాజ్ పాకాలకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్ అక్టోబర్ 28(ప్రజావినికిడి:
జన్వాడ ఫా మ్‌హౌజ్ కేసులో రాజ్ పాకాలకు హైకోర్టులో సో మవారం ఊరట లభించింది. రెండు రో జుల వరకు రాజ్‌పాకాలను అరెస్టు చేయవద్ద ని పోలీసులను కోర్టు ఆదేశించింది. అలా గే పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని కూ డా మరోవైపు రా జ్ పాకాలను హైకోర్టు ఆదేశించింది. పోలీసుల దర్యాప్తులో లోపా లు ఉ న్నట్టు రాజ్ పాకాల తరఫు న్యా యవాది కో ర్టుకు నివేదించడంతో రెండు రో జుల పాటు అరెస్టు చేయకూడదని పోలీసులను ఆదేశిస్తున్నట్టు హైకోర్టు స్పష్టం చేసిం ది. జన్వాడ ఫా మ్ హౌస్‌లో రాజ్ పాకాల ముందస్తు అనుమతి లేకుండా విందు ఏర్పా టు చేయడం, ని బంధనలకు మించి డ్యూటీ చెల్లించని విదేశీ మద్యం వినియోగించడం, అక్కడ జరిగిన విందులో ఒక వ్యక్తి డ్రగ్స్ తీ సుకున్నట్టు పోలీసులు ఏ 1గా రాజ్ పాకాలపై పోలీసులు, ఎక్సైజ్‌శాఖలు వేర్వేరుగా కేసులు న మోదు చేయడంతో, తనను అరెస్టు చేయవద్దని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. లంచ్ మోషన్‌లో దాఖలైన ఈ పిటిషన్‌పై హైకోర్టు అటు పోలీసులకు, ఇటు రాజ్ పాకాలకు ఇరు పక్షాలకు ఆదేశాలు జారీ చేసింది. తనను పో లీసులు అక్రమంగా ఈ కేసులో ఇరికించే ప్ర యత్నం చేస్తున్నారని, తనను అరెస్ట్ చేయకుండా ఆదేశించాలని రాజ్ పాకాల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై విచారణ చేపట్టినధర్మాసనం, పోలీసుల ఎదుట హాజయ్యేందుకు ఆయనకు (రాజ్ పాకాల) రెండు రోజుల వ్యవధి హైకోర్టు ఇచ్చింది. బాధితుడు రాజ్ పాకాల తరఫున మయూర్‌రెడ్డి వాదనలు వినిపించగా, తన నూతన గృహ ప్రవేశాన్ని పురస్కరించుకొని బంధువులకు, స్నేహితులకు విందు



ఏర్పాటు చేయగా పోలీసులు అక్రమంగా తన ఇంట్లోకి ప్రవేశించి తప్పుడు కేసు బనాయించారని రాజ్ పాకాల తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. నిందితుడు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బావమరిది కావడంతో అధికార పార్టీ పెద్దల రాజకీయ కక్షసాధింపుతో తప్పుడు కేసు నమోదు చేసినట్టు న్యాయవాది వివరించారు. అక్కడ జరిగిన విందులో డ్రగ్స్ లభించలేదని ఇద్దరు ఎక్సైజ్ అధికారులు మీడియాకు వెల్లడించిన వివరాలను కోర్టు దృష్టికి న్యాయవాది తీసుకెళ్లారు. అక్కడ జరిగిన విందులో ఒక వ్యక్తికి డ్రగ్స్ సేవించినట్టు పరీక్షలో తేలితే, పోలీసులు రాజ్ పాకాలను నిందితు డిగా చేర్చారని కోర్టుకు వివరించారు. రాజకీయ దురుద్దేశంతోనే కేసు పెట్టారని, సోమవారం ఉదయం 9.30కి నోటీసులు పంపించి 11 గంటలకు విచారణకు రమ్మన్నారని కోర్టు దృష్టికి తీసుకవచ్చారు.పోలీసుల తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ తన వాదనలు వినిపిస్తూ, అరెస్టు చేస్తామని పోలీసులు ఎక్కడా చెప్పలేదని, ఇప్పటి వరకు ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని కోర్టు వివరించారు. ఈ విందదులో అనుమతి లేని మద్యం, నిబంధనలకు మించి మద్యం సీసాలు లభించడంతోపాటు విజయ్ మద్దూరి అనే వ్యక్తికి డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటివ్ వచ్చిందని ఆయన వివరించారు. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని, నిబంధనల ప్రకారమే రాజ్ పాకాలకు 41ఎ కింద నోటీసులు ఇచ్చామని వివరించారు. ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం పోలీసుల ఎదుట హాజరయ్యేందుకు పిటిషనర్‌కు రెండు రోజుల గడువు ఇచ్చింది. చట్టప్రకారం ముందుకెళ్లాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా, బిఎన్ఎస్ఎస్ 35(3) సెక్షన్ ప్రకారం రాజ్ పాకాలకు మోకిలా పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఫాంహౌస్ పార్టీకి సంబంధించి విచారించాల్సి ఉందని నోటీసుల్లో పోలీసులు వెల్లడించారు. సోమవారం ఉదయం 11 గంటలకు తమ ముందు హాజరు కావాలని పోలీసులు నోటీసులు జారీ చేశారు. అడ్రస్ ప్రూఫ్‌లతోపాటు, కేసుకు సంబంధించిన ఆధారాలు సమర్పించాలని పోలీసులు కోరారు. విచారణకు హాజరు కాకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు నోటీసులో వెల్లడించారు. సోమవారం మోకిలా పోలీసుస్టేషన్‌కు హాజరు కాకుంటే బిఎన్ఎస్ఎస్35 (3),(4),(5),(6) సెక్షన్ల ప్రకారం అరెస్టుకు దారి తీస్తుందని నోటీసులో వెల్లడించారు. రాజ్ పాకాలకు మోకిలా ఇన్‌స్పెక్టర్ నోటీసులు జారీ చేశారు. రాజ్ పాకాల ఇంటి గోడకి నోటీసును అతికించారు. అయితే బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) కింద కేసు నమోదు చేసి 311/2024 ఎఫ్ఐఆర్ అండర్ సెక్షన్ 25,27,29 ఎన్డీపిఎస్ యాక్ట్ 1985, సెక్షన్ 3,4 తెలంగాణ గేమింగ్ యాక్ట్ కింద పోలీసులు రాజ్ పాకాలపై కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# నేడు కలెక్టర్ల కాన్ఫరెన్స్

హైదరాబాద్ అక్టోబర్ 28(ప్రజావినికిడి:
రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కులగణన సర్వేను నవంబర్ 6 నుంచి చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కా ర్యక్రమ నిర్వహణపై మంగళవారం కలెక్టర్లకు ప్రభుత్వం దిశా నిర్దేశం చేయనుంది. ఈ కార్యక్రమంపై సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సామాజికవేత్తలు, మేధావుల తో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు సమావేశమయ్యారు.రాష్ట్రంలో చేపట్టనున్న కుల గణన దేశవ్యాప్తంగా ఒక మోడల్ గా నిలుస్తుందన్నారు. కుల గణనలో చేయాల్సిన మార్పు లు, చేర్పులు ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వారితో సమాలోచనలు జరిపారు. రాష్ట్రంలో వచ్చే నెల 6 నుంచి చేపట్టనున్న కులగణనకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక, దిశా ని ర్దేశం చేయడానికి మంగళవారం కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల నుంచి సమాచారం తీసుకునేందుకు ఇంకా ఎలాంటి ప్రశ్నలు వేస్తే బాగుంటుంది అని వారిని సలహాలు అడిగారు.
రాష్ట్రవ్యాప్తంగా 300 మంది సామాజికవేత్తలు, మేధావులు, అభ్యుదయ వాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను, సందేశాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. వీరితో పాటు కుల సంఘాలు, యువజన సంఘాలను



పిలిచి వారి అభిప్రాయాలు తీసుకుంటామని వెల్లడించారు. వీరితో పాటు బిసి కమిషన్, ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఇతర భాగస్వాముల అభిప్రాయాలను సేకరిస్తామని వివరించారు. ప్రణాళిక శాఖ రూపొందించిన ప్రశ్న పత్రం సమగ్రంగా ఉందని సామాజికవేత్త యోగేంద్ర యాదవ్ లాంటి మేధావులు అభినందించిన విషయాన్ని ఈ సందర్భంగా వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేస్తామని ఎన్నికలకు ముందు కామారెడ్డి లో నిర్వహించిన బిసి డిక్లరేషన్ బహిరంగ సభలో ప్రకటించామని, ఆ తర్వాత కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని పొందుపరిచామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేసి ఇచ్చిన హామీని అమలు చేయడానికి కార్యరూపం తీసుకువచ్చామని వెల్లడించారు.
పాత కమిషన్ కాలం ముగిసిన వారంలోపే కొత్త బిసి కమిషన్ వేశామని, బిసి సంక్షేమం అభ్యున్నతి పట్ల ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని వెల్లడించారు. ఇప్పటికే నాలుగు జిల్లాల్లో 56 ఇండ్లు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని కులగణన సర్వే పూర్తి చేసినట్టు వెల్లడించారు. న్యాయ పరమైన చిక్కులు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్ మురళి మనోహర్ సూచించారు. రోజుకు ఒక ఎన్యుమరేటర్ 15 ఇండ్లు సర్వే చేయడం భారం అవుతున్న నేపథ్యంలో ఆ సంఖ్యను పదికి కుదించాలని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సూచించారు. సమావేశంలో ఎంఎల్‌సి కోదండరాం, ప్రొఫెసర్ సింహాద్రి, సామాజిక విశ్లేషకుడు పాశం యాదగిరి, డిప్యూటీ సిఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏఎన్ఆర్ జాతీయ అవార్డు అందుకున్న చిరంజీవి...

హైదరాబాద్ అక్టోబర్ 28(ప్రజావినికిడి: మెగాస్టార్ చిరంజీవి బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ చేతులమీదుగా ఏఎన్ఆర్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. 2024 సంవత్సరానికి గాను ఈ అవార్డును చిరంజీవికి ప్రకటించారు. అన్నపూర్ణ స్టూడియోలో ఈరోజు జరిగిన అక్కినేని జాతీయ పురస్కార వేడుకకు



అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఏఎన్ఆర్ జాతీయ పురస్కారాన్ని అమితాబ్... చిరంజీవికి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవికి శాలువా కప్పి సన్మానించారు. మెగాస్టార్‌ను అమితాబ్ దగ్గరకు తీసుకొని ఆలింగనం చేసుకున్నారు. చిరంజీవి మర్యాదపూర్వకంగా అమితాబ్ బచ్చన్ పాదాలకు నమస్కరించారు.ఈ కార్యక్రమానికి చిరంజీవి కుటుంబ సభ్యులు, నాగార్జున కుటుంబ సభ్యులతో పాటు సినీ రంగానికి చెందిన పలువురు హాజరయ్యారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా నాగార్జున ఈ అవార్డును ప్రకటించారు.

# ఇక భారత్ లోనే విమానాల తయారీ

అక్టోబర్ 28(ప్రజావినికిడి:
గత కొన్ని సంవత్సరాలుగా భారత్ స్వావలంబన కోసం శ్రమిస్తోంది. ముఖ్యంగా, రక్షణ రంగంలో ఇతర దేశాలపై ఆధారపడడాన్ని గణనీయంగా తగ్గించాలన్న కృషితో, ఆయుధాలు, రక్షణ రంగ పరికరాలను దేశీయంగా తయారుచేయడంపై దృష్టి సారించింది.ఈ క్రమంలో దేశ రక్షణ రంగ ఉత్పాదన పరిశ్రమలో నేడు కీలక ఘట్టం చోటుచేసుకుంది. గుజరాత్ లోని వడోదరలో మిలిటరీ రవాణా విమానాల ఉత్పత్తి పరిశ్రమ ప్రారంభమైంది. స్పెయిన్ ప్రధానమంత్రి పెడ్రో శాంచెజ్ తో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ ఈ పరిశ్రమను ప్రారంభించారు. ఈ మిలిటరీ కార్గో విమానాల పరిశ్రమను ఎయిర్ బస్ సంస్థ సహకారంతో టాటా సన్స్ సంస్థ నెలకొల్పింది.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, రతన్ టాటా ఉంటే ఈ కార్యక్రమం చూసి ఎంతో సంతోషించేవారని, ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ పరిశ్రమంతో మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ద వరల్డ్ కార్యాచరణ మరింత దృఢతరం అవుతుందని పేర్కొన్నారు. ఇక్కడ తయారైన సైనిక రవాణా విమానాలను విదేశాలకు ఎగుమతి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో పౌర విమానాలను కూడా భారత్ లోనే తయారుచేస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ లో రక్షణ రంగ తయారీ వ్యవస్థ సరికొత్త శిఖరాలకు చేరుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ సంబంధాలను బలోపేతం చేస్తుందని, భారత్-స్పెయిన్ భాగస్వామ్యం సరికొత్త దిశగా ముందుకు వెళుతోందని మోదీ అన్నారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, రెండేళ్లలో తొలి విమానాన్ని సైన్యానికి అందిస్తామని వెల్లడించారు.

# హైదరాబాద్ నగరంలో ఆంక్షలు

**(మొదటి పేజి తరువాయి)**

ఎక్కడైనా ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిఎన్ఎస్ సెక్షన్ 163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) కింద ఆంక్షలు విధించినట్లు ఆదేశాల్లో వివరించారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటన తర్వాత అల్లర్లు రేగిన సంగతి విదితమే. దీనికి తోడు గ్రూప్-1 విద్యార్థులు, మూసీ నిర్వాసితులు, బెటాలియన్ పోలీసుల వరుస ఆందోళనలతో హైదరాబాద్‌లో పోలీసులకు శాంతిభద్రతల నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ తాజా ఆంక్షలు విధించినట్లు సమాచారం.

# పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్ అక్టోబర్ 28(ప్రజావినికిడి: రాష్ట్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. వాటిని కొనాలని అధికారులకు ఆదేశాలు అందలేదని విమర్శించారు. ప్రభుత్వానికి రైతుల గోస పట్టడం లేదని మండిపడ్డారు. రాజకీయాలపై పెట్టిన దృష్టి ధాన్యం కొనుగోళ్లపై ఎందుకు పెట్టరని, రైతులంటే



ఎందుకంత అలుసని నిలదీశారు. మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోషించడం తెలియని అమాయకులైనందుకా? అని ప్రశ్నించారు. రాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించాలని హితవుపలికారు. దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయవద్దని ఎక్స్ వేదికగా కోరారు. 'దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా?కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. ధాన్యం కొనాలని అధికారులకు ఆదేశాలు అందవాయే.. ప్రభుత్వానికి రైతుల గోస పట్టదాయే!!÷ూజకీయాలపై పెట్టిన దృష్టి? ధాన్యం కొనుగోలుపై ఎందుకు పెట్టరు? రైతులంటే ఎందుకంత అలుసు? మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోషించడం తెలియని అమాయకులైనందుకా? ÷ూజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించండి..దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయకండి..' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్ విడుదల చేయాలి..

- తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి..
- రాష్ట్రంలో ఉన్నటువంటి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి..
- శంషాబాద్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా..
- కె.వై.ప్రణయ్ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు



ప్రజావినికిడి, (శంషాబాద్):అక్టోబర్ 28,తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కె.వై.ప్రణయ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున విద్యార్థులతో కలిసి శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం విద్య రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె వై ప్రణయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు.

రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థుల కు గత 6 సంవత్సరాల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు



చేపట్టారన్నారు.ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యొక్క ప్రభుత్వం ఎందుకు విద్యరంగా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటిఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్నటువంటి భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు.ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ను అలాగే స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి అని అన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హర్ష,సతీష్,సాయి, స్పందన, సోనాలి,ప్రవళిక, తరుణ్,మహేష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జానపదాల నేపథ్యంలో మరిన్ని మంచి సినిమాలు రావాలి..

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..**

**బ్రహ్మాండ సినిమా పోస్టర్, టీజర్ విడుదల చేసిన మంత్రి**

**ఒగ్గు కళాకారుల జీవిత నేపథ్యంలో బ్రహ్మాండ సినిమా**

**ఆనాటి జానపదాలను ఈ తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉంది.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..**





ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఈ రోజుల్లో మంచి కథ ఉన్న ప్రతీ సినిమా పెద్ద సినిమానే.తెలుగు సినిమా అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.సోమవారం రోజు మంత్రుల నివాస సముదాయంలో మమత ఆర్ట్ ప్రొడక్షన్ బ్యానర్ పై బన్నీ రాజు హీరోగా ఒగ్గు కళాకారుల జీవన నేపథ్యంలో నిర్మించిన "బ్రహ్మాండ" సినిమా టీజర్ ను ఆయన రిలీజ్ చేశారు.అనంతరం,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఆధ్యాత్మిక,గ్రామీణ కళాకారుల జీవితాల నేపథ్యంలో అరుదుగా సినిమాలు వస్తుంటాయి తెలంగాణ సంస్కృతిక నేపథ్యం, జానపదాలపై సినిమాలు రావల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పటికి, ఇప్పటికి ఒగ్గుకళ గ్రామీణ ప్రజలను అలరిస్తుంది.గ్రామీణ కళారూపాలు అంతరించిపోతున్నాయని ఆందోళన పడుతున్న ఈ సందర్భంలో ఒగ్గు కళాకారుల కథాంశంగా.. "బ్రహ్మాండ" తీయడం గొప్ప విషయం.ఈ సినిమా మంచి విజయం సాధించాలి. గ్రామీణ కళల్ని ఈ తరానికి తెలియజేయాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ.. "బ్రహ్మాండ" సినిమా బ్రహ్మాండగా ఆడాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సినిమా నిర్మాత దాసరి సురేష్, దర్శకుడు రాంబాబు,హీరో బన్నీ రాజుతో పాటు ఇతర తారాగణం పాల్గొన్నారు.

# బ్యాంకాక్ కు థాయ్ ఎయిర్ ఏషియా నూతన విమాన సర్వీసుల ప్రారంభం..

## ప్రకటించిన రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం..

## ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లిమిటెడ్ సీఈఓ ప్రదీప్ పాణికర్..

ప్రజావినికిడి, (శంషాబాద్):అక్టోబర్ 28,శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 2024 అక్టోబర్ 27 నుండి థాయ్ ఎయిర్ ఏషియాతో హైదరాబాద్ నుండి బ్యాంకాక్ లోని డాన్ ముయాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయం (డిఎంకె) కు కొత్త విమాన సేవలను ప్రారంభిస్తున్నట్లు
రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రకటించింది. మలేషియా ఎయిర్ ఏషియా మరియు థాయ్ లాండ్ యొక్క ఆసియా ఏవియేషన్ సంయుక్త భాగస్వామ్యం,థాయ్ ఎయిర్ ఏషియా అనేది థాయ్ బడ్జెట్ విమానయాన సంస్థ, ఇది బ్యాంకాక్ మరియు థాయ్ లాండ్ లోని ఇతర నగరాల నుండి సరసమైన దేశీయ,అంతర్జాతీయ విమానాలను అందిస్తుందని తెలిపారు.బ్యాంకాక్ లోని డాన్ ముయాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయం (డిఎంకె) ఎఫ్ డి 119 కు విమానం హైదరాబాద్ నుండి 2325 గంటలకు బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున స్థానిక కాలమానం ప్రకారం 0430 గంటలకు బ్యాంకాక్ చేరుకుంటుంది. తిరుగు విమానం ఎఫ్డీ 118 బ్యాంకాక్ నుంచి స్థానిక కాలమానం ప్రకారం 2050 గంటలకు బయలుదేరి 2255 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుందని ఈ నాన్ స్టాప్ ఫ్లైట్ సర్వీస్ ప్రతి సోమ,బుధ,శుక్ర, ఆదివారాల్లో బయలుదేరుతుంది మరియు ఆర్ జిఐఎ నుండి బ్యాంకాక్ కు 4 కొత్త వారపు విమానాలను కలుపుతుంది.




థాయ్ ఎయిర్ ఏషియాతో బ్యాంకాక్ కు కొత్త విమాన సర్వీసులపై జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లిమిటెడ్ సీఈఓ ప్రదీప్ పాణికర్ హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ కనెక్టివిటీని మెరుగుపరచడంలో, వ్యాపారం అలాగే విశ్రాంతి ప్రయాణాలను ప్రోత్సహించడంలో మరియు హైదరాబాద్ మరియు బ్యాంకాక్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో ఈ మైలురాయిని ఆయన హైలైట్ చేశారు.బడ్జెట్ క్యారియర్ యొక్క సేవ ప్రయాణీకులకు సరసమైన మరియు సౌకర్యవంతమైన ఎంపికలను అందిస్తుంది.జీఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రయాణీకుల అనుభవాలను పెంపొందించడానికి అలాగే వృద్ధి శ్రేయస్సు కోసం ప్రపంచ సంబంధాలను పెంపొందించడానికి అంకితం చేయబడింది.థాయ్ ఎయిర్ ఏషియా సిఇఒ శ్రీ శాంతిసుక్ క్లోంగ్చాయా ప్రధాన భారతీయ నగరాలకు విస్తరించడం పట్ల ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.ఇది పర్యాటకం అలాగే వ్యాపారాన్ని మెరుగుపరుస్తుందని, రెండు ఆర్థిక వ్యవస్థలకు ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు.ఈ మార్గాలు భారతీయ ప్రయాణికులకు,థాయ్ లాండ్ కు చెందిన వారికి ఉపయోగపడతాయని ఆయన ఉద్ఘాటించారు.థాయ్ ఎయిర్ ఏషియా ఇప్పుడు కోల్కతా, చెన్నై,జైపూర్,కొచ్చి, బెంగళూరు,గయ, లక్నో, అహ్మదాబాద్, గౌహతి,విశాఖపట్నం, తిరుచిరాపల్లి అలాగే కొత్తగా చేర్చబడిన హైదరాబాద్ వంటి 12 భారతీయ నగరాలకు వారానికి మొత్తం 67 విమానాలను అందిస్తుంది.బ్యాంకాక్ ఒక శక్తివంతమైన పర్యాటక కేంద్రం దాని గొప్ప సాంస్కృతిక వారసత్వం,సందడిగా ఉండే మార్కెట్లు ఉత్సాహభరితమైన వీధి జీవితానికి ప్రసిద్ధి చెందింది.సందర్శకులు వాట్ అరుణ్ వంటి అద్భుతమైన ఆలయాలను అన్వేషించవచ్చు మరియు స్ట్రీట్ ఫుడ్ నుండి రుచికరమైన భోజనం వరకు రుచికరమైన థాయ్ వంటకాలను ఆస్వాదించవచ్చు. సాంప్రదాయం మరియు ఆధునికత యొక్క డైనమిక్ మేళవింపు ఈ నగరం మరచిపోలేని అనుభవాన్ని అందిస్తుంది.థాయ్ ఎయిర్ ఏషియా ఇటీవల రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి డాన్ ముయాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి కొత్త విమాన సేవలను ప్రవేశపెట్టడం ప్రయాణికులకు సౌకర్యాన్ని పెంచుతుంది. ప్రయాణీకుల రద్దీని పెంచుతుంది పర్యాటక ఆతిథ్య రంగాలకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.

# రాజీవ్ గృహ కల్ప ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలి..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రాజీవ్ గృహ కల్ప సూరారం కాలనీ నుంచి బాలానగర్ వైపు వెళ్ళే నూతన బస్సు ను సోమవారం మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభంచేశారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే, కార్పొరేటర్ ల కృషి తో జీడిమెట్ల డిపో నుంచి ఒక బస్సు ప్రతి రోజు రాజీవ్ గృహకల్ప నుంచి వీలైనన్ని ట్రిప్పులు తిరుగుతుంది అని అన్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ బస్సు ను వేయించడం జరిగింది అని అన్నారు.అందరు ఈ సదావకాశాన్ని ఉపయోగించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో వికలాంగుల సంక్షేమ సంఘ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు ఉన్నారు.

# దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో సువర్ణభారతి మహోత్సవం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కొంపల్లి మున్సిపల్ పరిధి ఎన్సీఎల్ కాలనీ నార్త్ నోబెల్ పార్క్ లో దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ సువర్ణభారతి మహోత్సవం నిర్వహిస్తున్నారు.
ఈ మహోత్సవంలో భాగంగా జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ భారతి తీర్థ మహాస్వామి గురుపాదుకల పూజకు హాజరవుతున్నారు ఈ సందర్భంగా దక్షిణాబ్యాయ శృంగేరి శారదా పీఠ జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ భారతి తీర్థ మహాస్వామి సన్యాసం స్వీకరించి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా పూజలు చేయనున్నట్లు సరస్వతి ఉపాసకులు ఆలయ అధికారి రవిచంద్ర శర్మ తెలిపారు.అనంతరం శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి పాదుకల పూజ,సాయంత్రం పాదుకల ఊరేగింపు, అనంతరం రథోత్సవంతో ఈ కార్యక్రమం పూర్తవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు..

**: కేపీ వివేకానంద**



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మున్సిపల్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజే శారు.

# కాసాని వీరేశ్ ను కలిసిన

**ఆత్మకూరు (ఎం )నేతాజీ యువజన మండలిసభ్యులు.**




ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కాసాని వీరేష్ ముదిరాజును నేతాజీ యువజన మండలి సభ్యులు హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది.ఎన్.వై ఎం ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ క్రీడలకు,క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వీరేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.వై ఎం మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, దొంతర బోయిన భాస్కర్, సభ్యులు ఎలగందుల మహేష్, పలారం బండి మధు, మాటూరి గణేష్,యాస సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన కోలన్ హన్మంత్ రెడ్డి



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీపట్నం మహేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి 129 డివిజన్ పలు సమస్యల కొరకు వినతి పత్రాన్ని అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి,వెంకటేష్, రజాక్,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సమస్యల వలయంలో

## నెమలి నగర్,ఇందిరమ్మ కాలనీ

- చాలీ చాలని నీళ్ళతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు..
- ఎక్కడ చూసిన రోడ్లను త్రవ్వి తిరిగి మరమ్మత్తులు చేయని రోడ్లు..
- రోడ్డు మీద ఉన్న ట్రాన్స్ఫార్మర్ కారణంగా ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు..
- నెమలి నగర్ ఇందిరమ్మ కాలనీలను సందర్శించిన మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టమీది నరేందర్.. గోరికంటి విఠల్..
- బిఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ..





**ప్రజావినికిడి, (గండిపేట్):అక్టోబర్ 28:**
రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండల్, మణికొండ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టమీది నరేందర్,గోరికంటి విఠల్ ఆధ్వర్యంలో మణికొండ పురపాలక సంఘం పరిధిలోని నెమలి నగర్, ఇందిరమ్మ కాలనీలను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అక్కడ నివసిస్తున్న ప్రజలు తమ సమస్యల గోడును పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని విన్నవించుకున్నారు. దశాబ్ద కాలంగా అతీ గతీ లేని రహదారుల్లో,ఉన్న కొన్నింటిలో ఎక్కడ చూసినా రోడ్లను త్రవ్వి తిరిగి రోడ్ల మరమ్మత్తులు చేయని కారణంగా చిన్నపిల్లలు వయస్సు మళ్ళిన వృద్దులు రాత్రిపూట ప్రయాణం చేసే వాళ్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,ఈ విషయం పలుమార్లు మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పత్రికలలో ప్రచురించినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని ఇక్కడ ఒక మంచినీటి రిజర్వాయర్ కట్ట వలసి ఉండగా ఇంతవరకు ఏ రకమైన పనులు చేపట్టక పోవడం విచారకరం. బోర్లలో నీరు అందక పైపుల ద్వారా చాలీ చాలని నీళ్ళు అందించడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చాలా చోట్ల ఎలక్ట్రికల్ వైర్లు కిందికి వేలాడడం మరియు ట్రాన్స్ఫార్మర్లు సరియైన మరమ్మతులు లేని కారణంగా ప్రజలు తమ ప్రాణలను అరచేతుల్లో పెట్టుకొని పుట గడుపుతున్నారని, హాని కలిగించే విధంగా ఇందిరమ్మ కాలనీ ముఖ ద్వారం వద్ద ఒక ట్రాన్స్ఫార్మర్ రోడ్డు మీద ఉన్న కారణంగా ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారడమే కాకుండా ఆక్సిడెంట్లకు అవకాశం కల్పించే విధంగా ఉంది.చాలా చోట్ల డ్రైనేజీ పొంగి పొరలి ఇప్పటికే అధ్వానంగా ఉన్న రోడ్లలో మురుగు చెత్తా పేరుకొని ప్రజలు అనారోగ్య పాలౌతున్నారని,నామ మాత్రంగా సంవత్సరం క్రితం నిర్మితమైన బస్తీ దవాఖాన ప్రజల అందుబాటు లోకి రాకపోవడం విచారించదగ్గ విషయం.పేద వర్గానికి చెందిన ప్రజానీకం ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో మున్సిపాలిటీ అధికారులు శ్రద్ధ వహించక పోవడం వల్ల ఈ ప్రాంతం ఎంతో వెనుకబడి ఉంది. ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న ఇళ్లకు చాలా కాలంగా కనీస మరమ్మత్తులు లేక బిల్డింగులు శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు.ఈ ప్రాంతాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, సి.డి.ఎం ఏ అధికారులు ఒకసారి పర్యటించి ఇక్కడి పేద ప్రజానీకం కనీస వసతులు లేక ఎంత ఇబ్బంది పడుతున్నారో ప్రత్యక్షంగా చూస్తే సమస్యలకు పరిష్కారం అవుతుందన్నారు. సమస్యలకు పుట్టినిల్లుగా ఉన్న నెమలి నగర్ ఇందిరమ్మ కాలనీ చుట్టూతా ఉన్నతమైన ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కారిడార్ అతి సమీపంలో ఉన్నను ఈ ప్రాంతం ఇంతగా నిరాదరణకు గురికావడం ప్రతి ఒక్కరు విచారించదగ్గ విషయమని బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియజేశారు. త్వరలో మున్సిపల్ కమిషనర్,జిల్లా కలెక్టర్ అలాగే సి.డి.ఎం.ఎ అధికారులను కలిసి ఇందిరమ్మ కాలనీ మరియు నెమలి నగర్ వాసుల సమస్యలను లిఖిత పూర్వకంగా తెలియ జేయగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంబగళ్ల ధనరాజ్,కౌన్సిలర్ నవీన్,మల్లేష్,ప్రకాష్, అందే లక్ష్మణరావు, రామ్ సుబ్బారెడ్డి, ఉపేంద్రనాథ్ రెడ్డి, ఖలీమ్, షైక్ ఆరిఫ్, సంఘం శ్రీకాంత్ దిలీప్, భానుచందర్, లక్ష్మయ్య,యాలాల కిరణ్,బొడ్డు శ్రీధర్, బాలాజీ,కృపాకర్, సుమన్ మొదలగు వారు ప్రాజభిప్రాయా సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మల్లారెడ్డి యూనివర్సిటీ 2024 బ్యాచ్ విద్యార్థులకు ఐసిఐసిఐ బ్యాంక్ సంయుక్తంగా గుర్తింపు కార్డ్ అందుచేత..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
మల్లారెడ్డి యూనివర్సిటీలో ఐసిఐసిఐ బ్యాంక్ వారి సహకారంతో 2024 ప్రథమ సంవత్సరం బ్యాచ్ కుచెందిన 400 మంది విద్యార్థులకు ఐడి కార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ వి ఎస్ కే రెడ్డి ఐసిఐసిఐ బ్యాంక్ ఉన్నతాధికారులు రాహుల్ గోడ్సే,శివ పాలపర్తి మాట్లాడుతూ,ప్రతి విద్యార్థికి ఐడి కార్డు ఎంతో ఉపయోగపడుతుందని.. దేశంలోని తొలిసారి మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వినూత్న అలాగే సృజనాత్మక ప్రయోగం చేపట్టడం ద్వారా చరిత్ర సృష్టించబోతుందని తెలిపారు.గుర్తింపు కార్డులో చెప్పు ని అమర్చి తద్వారా విశ్వవిద్యాలయంలో గ్రంథాలయంలో మరియు హాస్టల్లో విద్యార్థి హాజరును ఆటోమేటెడ్ పద్ధతిలో నమోదు చేయబోతున్నామని తెలిపారు. దీనివలన విశ్వవిద్యాలయం సిబ్బందికి అలాగే విద్యార్థులకుసమయం సద్వినియోగం అవుతుందని అన్నారు. ఈ గుర్తింపు కార్డు బహుళ ప్రయోజనకారిగా ఉండేలాగా మల్లారెడ్డి విశ్వవిద్యాలయం మరియు ఐసిఐసిఐ బ్యాంకు సంయుక్తంగా అభివృద్ధి చేశాయని అన్నారు ఆర్ఎఫ్ఐడి సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే ఈ కార్డుని డెబిట్ కార్డుగా ఉపయోగించి సుమారు ఐదు లక్షల రూపాయల పరిమితికి లోబడి నగదు లావాదేవీలు నిర్వహించవచ్చుని అదేవిధంగా ట్యూషన్ రుసుము పరీక్షా రుసుము వంటివి ఈ కార్డు ద్వారా చెల్లింపులు చేయవచ్చని వివరించారు.గుర్తింపు కార్డు విశ్వవిద్యాలయ ప్రాంగణంలోనూ మరియు బయట కూడా విద్యార్థులు జరిపే అన్ని రకాల డిజిటల్ లావాదేవీలకు ఈ డెబిట్ కార్డు వినియోగించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఆంజనేయులు ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థుల విభాగాధిపతి డాక్టర్ సుజిత్,స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ఆచార్య ధనుంజనాచారి తదితరులు పాల్గొన్నారు.

# పిఏసి సమావేశంలో గరం గరం

## అరికెపూడిపై విరుచుకుపడ్డ బిఆర్ఎస్ సభ్యులు



హైదరాబాద్ అక్టోబర్ 28ప్రజావినికిడి:
తెలంగాణ అసెంబ్లీలో నేడు పీఏసీ సమావేశం నిర్వహించారు.. ఈ భేటీకి హాజరైన ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ నియామకాన్ని నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించారు. సభ్యులుగా ఉన్యన వేముల ప్రశాంత్, సత్యవతి రాథోడ్, ఎల్.రమణ తమ నిరసన సమావేశంలో వ్యక్తం చేసి,అనంతరం మీటింగ్ ను బాయ్ కాట్ చేశారు.. .అనంతరం మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, రమణలు మీడియాతో మాట్లాడారు.. పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షాలకు ఇవ్వడం సంప్రదాయమని వేముల అన్నారు. గతంలో పీఏసీ ఛైర్పన్ విపక్ష పార్టీలకు చెందిన నాగం జనార్దన్‌రెడ్డి, ఎనమల రామకృష్ణుడు నాడు పీఏసీ ఛైర్మన్లుగా ఉన్నారన్నారు.. లోక్‌సభలో కూడా గత పదేండ్లుగా ప్రతిపక్ష నాయకులే పీఏసీ ఛైర్మన్లుగా ఉన్నారని గుర్తు చేశారు%ొ% ఇవాళ కూడా పీఏసీ కమిటీ సమావేశంలో ఇదే అంశాన్ని ప్రస్తావించామని చెప్పారు%అరికెపూడి గాంధీ ప్రతిపక్ష సభ్యుడేనని మంత్రి శ్రీధర్‌బాబు అంటున్నారన్నారు. ఫిరాయింపుదారులతో సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి సమావేశాలు నిర్వహించారనిఅ అంటూ జీవన్‌రెడ్డి లేఖపై శ్రీధర్‌బాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని, ఆస్తులు కాపాడుకోవడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారని మధుయాష్కి గౌడ్ అన్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బుల్డోజ్ రాజకీయాలు చేస్తున్నదని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. గాంధీని కాంగ్రెస్ సభుడిగా ఒప్పుకునే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దాగుడు మూతలు ఆడుతున్నదని విమర్శించారు. ఆ పార్టీలో నాయకులే లేరా అని నిలదీశారు. గాంధీని అడ్డం పెట్టుకుని రేవంత్ రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నదని విమర్శించారు. శాసనసభ సంప్రదాయాలకు విరుద్ధంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. ప్రతిపక్ష నాయకుడి సూచన మేరకు పీఏసీ ఛైర్మన్‌ను నియమించాలన్నారు.

## గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి వినతి పత్రం సమర్పించిన..

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి 125 డివిజన్ గాజులరామారంలో గల పలు కాలనీలలో వివిధ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి వినతి పత్రం సమర్పించి సమస్యలను త్వరితగతిగా పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ త్వరలో సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.ఎం రెడ్డి నగర్ కాలనీ ప్రెసిడెంట్ వెంకట స్వామి,చిత్తారమ్మ దేవి నగర్ కాలనీ జాయింట్ సెక్రెటరీ వెంకటరామిరెడ్డి పాల్గొనడం జరిగినది.

## ఖాళీగా ఉన్న ప్రభుత్వభూమిలో పార్క్ ను ఏర్పాటు చెయ్యండి.

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
గాజులరామారం సర్కిల్ జగత్గిరిగుట్ట డివిజన్లో ప్రజలకు ఉపయోగపడే విదంగా జగత్గిరిగుట్టలోని 348/1లొ ఉన్న ప్రభుత్వ భూమిలో పార్కు ను ఏర్పాటు చెయ్యాలని నేడు ప్రజావాణి సందర్బంగా గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జగత్గిరిగుట్ట డివిజన్లో నేటి వరకు ఒక్క పార్కు కూడా లేదని,కాని అనేక ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆ ప్రభుత్వ భూమిలో ఆహ్లాదకరమైన ఒక పార్కును ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ముఖ్యంగా 348/1 సర్వే నంబర్లోని రాజీవగృహకల్ప లో పోలీస్ స్టేషన్ పక్కన,ఎదురుగా, అదేవిధంగా హెచ్ ఏం టి ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉందని వీటి పైన నిర్ణయాలను తీసుకొని వెంటనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్ రావ్, ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీణ్,సిపిఐ మండల నాయకులు శేఖర్,ప్రసాద్ లు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ బదిలీ..



ప్రజావినికిడి,(రంగా రెడ్డి):
సోమవారం రంగారెడ్డి జిల్లా ప్రస్తుతం పనిచేస్తున్న కలెక్టర్ శశాంక కు బదిలీ జెండా ఊపారు..సోమవారం సాయంత్రం వరకు విధులు నిర్వహించిన శశాంక ఆకస్మికంగా బదిలీ అయ్యారు.శశాంక స్థానంలో నూతన కలెక్టర్ గా నారాయణ రెడ్డి రావడం జరిగింది.


## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మ దిన శుభాంక్షలు తెలియజేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజావినికిడి,(షాద్ నగర్):
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మినిస్టర్స్ క్యార్టర్స్ లోని వారి నివాసంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి శాసన సభ్యులు మేఘరెడ్డి,గద్వాల్ శాసన సభ్యులు కృష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కీ గౌడ్ ను కలిసిన నాంచారమ్మ బస్తీ వాసులు

### డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించే విధంగా చూడాలని విన్నపం..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):అక్టోబర్ 29,
నాగోల్ డివిజన్ లో నిఎరుకల నాంచారమ్మ బస్తీలో ని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఖాళీగా ఉన్నఇళ్లను స్థానికంగా నివాసం ఉంటున్న తమకు కేటాయించాలని మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు బుడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు మహిళలు సోమవారం నాడు వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్,మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ కలిసి కోరారు.15 ఏళ్లకు పైగా తాము ఎరుకల నాంచారమ్మ బస్తీలో నివాసం ఉంటున్నామని తమకు అక్కడే అన్ని రకాల సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఇళ్లను కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.288 ఇల్లు నిర్మించగా దాదాపు 200 ఇళ్లను ఇప్పటికే కేటాయించారని మిగిలినఇళ్లనుతమకు కేటాయించాలని కోరారు.ఈ విషయంపై రెవెన్యూ అధికారులతో మాట్లాడిన మధుయాష్కీ గౌడ్ స్థానికంగా ఉన్న వారందరినీ గుర్తించి వారికే ఇళ్లు దక్కేలా లిస్టు తయారు చేయాలన్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపును ప్రారంభించగానే స్థానికంగా ఉన్న వారికి కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# కాళేశ్వరం డిపిఆర్‌కు కెసిఆర్ ఆమోదం

## విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడి

హైదరాబాద్ అక్టోబర్ 28ప్రజావినికిడి: కాళేశ్వరం డీపీఆర్‌ను అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదించినట్లు విచారణ సందర్భంగా విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంకటేశ్వర్లు కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అంశాలపై విచారణ సాగింది. ఇందుకు సంబంధించిన దస్త్రాలను కమిషన్‌కు అందించారు. కాళేశ్వరం డిజైన్లన్ను ÷నైల్ చేయమని కేసీఆర్ చెప్పినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మినిట్స్‌కు సంబంధించిన దస్త్రాలు, మూడు బ్యారేజీల వివరాలను సమర్పించారు. మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణమా? మూడు బ్యారేజీల్లో నీరు నింపాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి అప్పటి ప్రభుత్వాధినేత ఆదేశించారని వెంకటేశ్వర్లు బదులిచ్చినట్లు సమాచారం.

# ప్రజాపాలన అంటే ఇదేనా

## రేవంత్ సర్కార్‌పై రేగా మండిపాటు

హైదరాబాద్ అక్టోబర్ 28ప్రజావినికిడి:మాది ప్రజా పాలన అంటూ పదే పదే వల్లె వేస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్రంలో కక్షపూరిత పాలన సాగిస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారని బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. పదకొండు నెలల పాలనలో సాధించేదేమీ లేదన్నారు. కక్షసాధింపు ధోరణితో కూడుకున్న పాలన సరికాదన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పాలనను గాలికొదిలేసిన మంత్రులు విదేశీ యాత్రల్లో విహరిస్తూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు.అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించిందన్నారు. కేటీఆర్ కుటుంబ సభ్యులు తెలంగాణ సంప్రదాయం ప్రకారం దావత్ చేసుకుంటే దానిని రేవ్ పార్టీగా చిత్రీకరించి రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. భవిష్యత్ అంతా బీఆర్ఎస్‌దేనని, కార్యకర్తలు అధైర్యపడకుండా ముందుకు సాగాలన్నారు. పాలక ప్రభుత్వాలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల గొంతునొక్కే ప్రయత్నం చేస్తే అంతకంతకూ ముందుకు పోతామని రేగా స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మానే రామకృష్ణ, చర్ల మండల అధ్యక్షుడు సోయం రాజారావు, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, ఆకోజు సునీల్‌కుమార్, కణితి రాముడు, కోల రాజు, రేసు లక్ష్మి, రామిరెడ్డి, ప్రకాశ్, గుంజా ఏడుకొండలు, సీతామహాలక్ష్మి, కీసర యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు




అమరావతి, అక్టోబర్ 28ప్రజావినికిడి వన్యప్రాణులను వేటాడడం.. చంపడం.. అక్రమ రవాణా వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అడవులు, వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లు మనది వసుధైక కుటుంబమని.. భూమ్మీద మనతో పాటు మనుగడ సాధిస్తున్న జంతువులు, చెట్లు చేమలు, పశు పక్షాదుల పట్ల కరుణ చూపాలని పవన్ కళ్యాణ్ అన్నారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో అటవీశాఖ యాంటీ పోచింగ్ సెల్ రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. వన్యప్రాణుల వేట లేదా అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే యాంటీ-పోచింగ్ సెల్‌కు తెలియజేయడానికి టోల్ ఫ్రీ నంబర్ 18004255909 ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ%ఔ% "వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం వన్యప్రాణులను వేటాడడం, చంపడం, అక్రమ రవాణా చేయడం నిషిద్ధం, ఎవరైనా వన్యప్రాణులను వేటాడి, అటవీ సంపదను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

# మోమోస్ తిని మహిళ మృతి

## మరో 50మందికి అస్వస్థత



హైదరాబాద్ అక్టోబర్ 28ప్రజావినికిడి: :మోమోస్ తిని మహిళ మృతిచెందగా.. సుమారు 50 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన బంజారాహిల్స్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. అస్వస్థతకు గురైన వారు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరీ శంకర్ కాలనీలో శుక్రవారం జరిగిన సంతలో మోమోస్ విక్రయించారు. సింగాడకుంట బస్తీకి చెందిన రేష్మ బేగం (31)తో పాటు ఆమె పిల్లలు, ఆయా బస్తీల్లోని సుమారు 50 మంది వీటిని తిన్నారు. వీరందరికీ శనివారం నుంచి వాంతులు, విరేచనాలు ప్రారంభమయ్యాయి. దీంతో బంజారాహిల్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లోని పలు ఆస్పత్రుల్లో చేరారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మోమోస్ తిన్నవారిలో దాదాపు 10 మంది మైనర్లు ఉన్నారు. రేష్మ బేగం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో ఆమె మృతిచెందారు. ఈ సంఘటనపై ఇప్పటికే బాధితులు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో మోమోస్ విక్రయించిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుల కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయిస్తున్నారు. మోమోస్‌తో పాటు ఇచ్చే మయోనైజ్, మిర్చి చట్నీ కలుషితమై ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

# భద్రాచలం ప్రసాద నెయ్యి స్వచ్ఛమే

భద్రాచలం అక్టోబర్ 28ప్రజావినికిడి: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి నివేదనకు, ప్రసాదాల కోసం వాడే ముడిసరకులు నాణ్యమైనవేనని హైదరాబాద్ ఫుడ్ లేబొరేటరీ నిర్ధరించింది. తిరుమలలో లడ్డూ తయారీకి కల్తీ నెయ్యిని వినియోగించారంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో భద్రాచలం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్ రమాదేవి అప్రమత్తమయ్యారు. భద్రాచలంలో ప్రసాదాల తయారీకి ఉపయోగించే ముడిసరకుల నమూనాలను హైదరాబాద్ ఫుడ్ లేబొరేటరీకి పంపించారు. క్షుణ్నంగా పరిశీలించిన అధికారులు.. ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యి, పప్పు దినుసులు, బియ్యం అన్నీ నాణ్యమైనవేనని నిర్ధరించారు. ఈ మేరకు దేవస్థానానికి నివేదిక అందినట్లు ఈవో రమాదేవి తెలిపారు.

# డిజిటల్ అరెస్ట్‌లు .. పారాహుషార్..!

హైదరాబాద్ అక్టోబర్ 28ప్రజావినికిడి: డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్ట్‌ల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన



హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ-ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ-ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ-ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు.వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు అనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి. అంతేగాకుండా మన తోటివారితో చర్చించాలి.

# అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత..

## మంత్రి శ్రీధర్ బాబు

### లాభాల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం చేశాం..

### మొక్కలను నాటండి.. ఆహ్లాదాన్ని పంచండి..



రామగిరి అక్టోబర్ 28ప్రజావినికిడి:: సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఐటీ- ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం సింగరేణి సంస్థ, రామగుండం-3 ఏరియా ఆధ్వర్యంలో జీఎం కార్యాలయ సమీపంలో 9 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు రూ.3కోట్ల 56 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎకో పార్క్‌కు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన, భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ%ఔ% తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు, ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా భాగస్వాములను చేశామని, గొదావరిఖనిలోని సింగరేణి మెడికల్ కళాశాలలో 7శాతం సీట్లు-ఉద్యోగుల పిల్లలకు వచ్చేలా ఏర్పాటు చేస్తామని, మున్ముందు సింగరేణిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చెపడతామన్నారు. ఎకో పార్కునందు సుందరీకరణ కోసం వివిధ రకాల మొక్కలు నాటడమే కాకుండా బట్టర్ ఫ్లై గార్డెన్, లైటింగ్, వాటర్ ఫౌంటేన్లు, పక్షుల సందర్శన కేంద్రం తదితర వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ ఎకో పార్క్ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఎకో పార్కు నిర్మాణ పనులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వారి దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం జి.యం. కార్యాలయం నందు మహిళా ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన క్రెచ్ (శిశు సంరక్షణ కేంద్రం) భవనాన్ని ప్రారంభించి, మహిళా ఉద్యోగులతో మాట్లాడి ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.

# కానిస్టేబుళ్ల ఛలో సెక్రటేరియట్ భగ్నం



హైదరాబాద్ అక్టోబర్ 28ప్రజావినికిడి: కానిస్టేబుళ్ల ఛల్ సెక్రటేరియట్‌ను పోలీసులు సోమవారం భగ్నం చేశారు. ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ నిరసన తెలుపుతున్న టిజిఎస్‌పి కానిస్టేబుళ్లను ఇవాళ సచివాలయ ముట్టడికి యత్నించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నగరానికి వచ్చిన బెటాలియన్ కానిస్టేబుళ్లు సోమవారం ఉదయం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ నుంచి సెక్రటేరియట్‌కు బయలు దేరిన వారిని పోలీసులు ఎన్‌టిఆర్ స్టేడియం వద్ద అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి, డిజిపి జితేందర్ తమను పిలిచి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు సిఎం రేవంత్ రెడ్డి ఏక్ పోలీస్ చేస్తానని వందసార్లు చెప్పాడని ఓ బెటాలియన్ కానిస్టేబుల్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు తమను కనీసం కలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రివ్యూ మీటింగ్ పెట్టి తమ సమస్యను తీర్చే సమయం కూడా లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు.పాలన చేతగాక అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ.. న్యాయం చేయాలని అడిగిన వారిని అరెస్టులు చేయించడమేనా ప్రజా పాలన అని నిలదీశారు. కాగా, సెక్రటేరియట్‌లో విధులు నిర్వర్తిస్తున్న టిజిఎస్‌పి సిబ్బందికి ఛీఫ్ సెక్యూరిటీ అధికారి ఆదేశాలు జారీ చేశారు. సిబ్బందిపై నిఘా పెట్టామని ఏం చేస్తున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరిని కలుస్తున్నారు, సోషల్ మీడియా పోస్టులను పరిశీలిస్తున్నామని తెలిపారు. సచివాలయం పరిధిలోని రెండు కిలోమీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉందని, ఐదుగురి కంటే ఎక్కువగా గుమికూడవద్దని, ధర్నాలు, రాస్తారోకోలు, సచివాలయం ముట్టడి వంటి కార్యక్రమాల్లో పాల్గొంటే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాట్సాప్ గ్రూపుల్లో అడ్మిన్‌గా ఉంటూ సిబ్బందిని యాడ్ చేయడం, టిజిఎస్‌పి, పోలీస్ అధికారుల గురించి రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతున్నారని తెలిపారు. వెంటనే వాట్సాప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ కావాలని ఆదేశించారు.

# అలాంటి ప్రయత్నం చేయలేదు

## ప్లాస్టిక్ సర్జరీ రూమర్స్‌కి నయనతార ఫుల్‌స్టాప్



హీరోయిన్లు తాము చేసే సినిమాల గురించే కాకుండా ఇతర విషయాలపైనా వార్తల్లో నిలుస్తుంటారు. అందులో వారి ప్రమేయం ఉండొచ్చు ఉండకపోవచ్చు. ఒక్కోసారి ఏ సంబంధం లేకుండానే వార్తలకెక్కుతారు. తాజాగా అలాంటి వార్తలపై నయనతార మండిపడ్డారు. తాను ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నట్లు గతంలో వచ్చిన వార్తలను ఆమె ఖండించారు. దేవుడు ఇచ్చిన తన ముఖాన్ని మార్చుకోవాలని ఎప్పుడూ ప్రయత్నించలేదని, ఆ ఆలోచన కూడా రాలేదని తెగేసి చెప్పారు. నయన్ ఇండస్ట్రీ లో అడుగుపెట్టిన కొన్నాళ్ల తర్వాత పలు చిత్రాల్లో ఆమె ముఖం తొలి సినిమాలో కంటే సన్నగా కనిపించింది. దీంతో ఆమె ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారనే రూమర్స్ మొదలయ్యాయి. తాజాగా నయనతార వాటికి ఫుల్‌స్టాప్ పెట్టారు. ఆదివారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె దీనిపై మాట్లాడారు. "నా కనుబొమ్మలు అంటే నాకు చాలా ఇష్టం. వాటి ఆకారం ఎప్పుడూ మారుస్తూ ఉంటాను. ప్రతి రెడ్ కార్పెట్ ఈవెంట్లకు ముందు వాటిని మార్చుతుంటాను. వాటి కోసం ఎంతో సమయాన్ని కేటాయిస్తాను. కనుబొమ్మల ఆకారం మారినప్పుడల్లా ముఖంలో మార్పు కనిపిస్తుంది. బహుశా అందుకే నా ముఖంలో మార్పులు వచ్చాయని ప్రజలు అనుకొని ఉంటారు. వాళ్లు అనుకున్నది నిజం కాదు.. అలాగే డైటింగ్ వల్ల కూడా నా ముఖంలో మార్పులు రావచ్చు. ఒక్కోసారి బుగ్గలు వచ్చినట్లు కనిపిస్తుంటాయి. ఇంకోసారి అవి లోపలికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. కావాలంటే మీరు నన్ను గిచ్చి చూడొచ్చు.. నా శరీరంలో ఎక్కడా ప్లాస్టిక్ ఉండదు" అని నయనతార అన్నారు. ప్రస్తుతం ఆమె కోలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లోనూ బిజీ అయ్యారు. గతేడాది 3 సినిమాలతో అలరించిన నయన్ ప్రస్తుతం ఐదు సినిమాలతో బిజీగా ఉన్నారు.





# దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై స్పందించిన పవన్

కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై నటుడు, జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రియాక్టయ్యారు. ఆయనతో పాటు విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ కూడా తనదైన స్టైల్‌లో రెస్పాండ్ అయ్యారు. బీజేపీ, డీఎంకే సిద్ధాంతాలకు వ్యతిరేఖంగా ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేతకు పవన్, ప్రకాష్ ఎం చెప్పారంటే.. "నాకు రాజకీయ అనుభవం లేకపోవచ్చు. కానీ, నేను పాలిటిక్స్ విషయంలో భయపడడం లేదు" అంటూ విజయ్ ఆదివారం తన పార్టీ తొలి మహానాడులో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే దేశ నలుమూలల నుండి సినీ, రాజకీయ ప్రముఖులు విజయ్‌కి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా అభినందనలు తెలిపారు. పవన్ తన పోస్ట్‌లో " సిద్ధులు, సాధువులకు నిలయమైన తమిళనాడులో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన విజయ్ కి నా హృదయపూర్వక అభినందనలు" అంటూ పోస్ట్ చేశారు.

# ఖలేజా గురించి మాట్లాడితే గొడవపడేవాడిని : విజయ్ దేవరకొండ



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం లక్కీ భాస్కర్. గత ఏడాది 'సార్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న వెంకీ అట్లూరి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలు విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుంది.ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథులుగా రౌడి హీరో విజయ్ దేవరకొండతో పాటు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ వేడుకలో విజయ్ మాట్లాడుతూ.. తనకు సితార ఎంటర్‌టైనమెంట్స్‌తో మంచి అనుభందం ఉందని విజయ్ తెలిపాడు. పెళ్లి చూపులు మూవీ విజయం సాధించిన తర్వాత నా ఫస్ట్ చెక్ సితార ఎంటర్‌టైనమెంట్స్ నుంచి అందుకున్నాను. త్రివిక్రమ్ గారు నన్ను ఆఫీస్‌లో కుర్చోబెట్టి నా ఫస్ట్ చెక్ ఇప్పించారు. ఇది జరిగి 7 ఏండ్లు అవుతుంది. సితార అప్పుడు చెక్ ఇస్తే.. ఇన్ని సంవత్సరాలు పట్టింది సినిమా చేయడానికి. ఇప్పుడు మేం కలిసి వీడీ12 చేస్తున్నాం. త్రివిక్రమ్ సర్‌ని ఫస్ట్ టైం కలవడం నా లైఫ్‌లో మర్చిపోలేని క్షణం. నా పర్సనల్ ఫేవరెట్ చిత్రాలు అతడు, ఖలేజా. ఖలేజా సినిమా అయితే ఎవడైనా నచ్చలేదు అంటే నేను వాడితో గొడవ పడే వాడిని అంటూ విజయ్ చెప్పుకొచ్చాడు. అలాంటి మనిషి నాకు చెక్ ఇచ్చి నువ్వు స్టార్ అవుతావు అంటూ చెప్పాడు. ఎవరు సినిమాలు చూస్తూ పెరిగామో ఆ వ్యక్తి మనల్ని స్టార్ట్ అవుతారు అని చెప్పినప్పుడు చాలా ఆనందం వేసింది అంటూ విజయ్ చెప్పుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# రివ్యూలు రాసే వారికి క్షమాపణలు చెబుతాను...

## నటుడు శ్రీకాంత్ అయ్యంగార్





**పొట్టేల్ సినిమా సక్సెస్ మీట్‌లో రివ్యూలు రాసేవారిపై శ్రీకాంత్ అయ్యంగార్ విమర్శలు**

**'మా'కు ఫిర్యాదు చేసిన సినీ క్రిటిక్స్ అసోసియేషన్**

**తన మాటలు కొందరికి బాధ కలిగించాయని, సారీ చెబుతానని వెల్లడి**

సినిమా రివ్యూలు రాసే వారిపై తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలకు గాను త్వరలో క్షమాపణలు చెబుతానని ప్రముఖ నటుడు శ్రీకాంత్ అయ్యంగార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను విడుదల చేశాడు. పొట్టేల్ సినిమా సక్సెస్ మీట్‌లో రివ్యూలు రాసేవారిపై ఆయన విమర్శలు గుప్పించాడు. ఈ సినిమా సక్సెస్ మీట్‌లో తాను కొన్ని మాటలు మాట్లాడానని, రివ్యూలు రాసే కొందరికి బాధ కలిగించానని, సరైన అంశాలపై త్వరలో క్షమాపణ చెబుతానని వెల్లడించారు. దయచేసి వేచి ఉండండని విజ్ఞప్తి చేశారు.ఇటీవల శ్రీకాంత్ అయ్యంగార్ మాట్లాడుతూ... సినిమాను ఎలా రూపొందించాలో తెలియని వారు రివ్యూలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అలాంటి వారి సినిమా సమీక్షలు ఆపేయాలని వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో విమర్శలు వచ్చాయి. అలాగే సినీ క్రిటిక్స్ అసోసియేషన్ 'మా' అధ్యక్షుడు మంచు విష్ణుకు పిర్యాదు చేసింది. రివ్యూలు రాసే వారి మనోభావాలు దెబ్బతీసేలా శ్రీకాంత్ వ్యాఖ్యలు ఉన్నాయని, ఆయనపై చర్యలు తీసుకోవాలని ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.




# సాయి పల్లవి అంటే.. సాయి పల్లవే

## ఆమె నటనకు ఫిదా...

నేచురల్ బ్యూటీ సాయి పల్లవి, శివకార్తికేయన్ జంటగా విశ్వనటుడు కమల్ హాసన్ నిర్మిస్తున్న సినిమా అమరన్. ఈ సినిమా దీపావళి కానుకగా పలు భాషల్లో అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌లో జోరు పెంచింది. కానీ.. సాయి పల్లవి ప్రమోషన్స్ అటెండ్ కాకుండా చేసిన పని చూస్తే మీరు గ్రేట్ అనాల్సిందే.. ఇంతకీ సాయి పల్లవి ప్రమోషన్స్‌కి ఎందుకు అటెండ్ కావడం లేదు.. ఇంతకీ సాయి పల్లవి ఎం చేశారంటే.. అమరన్.. ఈ సినిమాని కాశ్మీర్ నేపథ్యంలో శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత సంఘటనలతో రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ : ట్రూ స్టోరీస్ ఆఫ్ మోడరన్ మిలిటరీ' పుస్తకం ఆధారంగా యాక్షన్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సాయి పల్లవి తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర సందేశాన్ని పోస్ట్ చేశారు. "అమరన్ కోసం ప్రమోషన్‌లను ప్రారంభించే ముందు నేను నేషనల్ వార్ మెమోరియల్‌ని సందర్శించాలనుకున్నాను. ఈ పవిత్రమైన ఆలయంలో, మన కోసం తమ ప్రాణాలను అర్పించిన ప్రతి బ్రేవ్‌హార్ట్ జ్ఞాపకార్థం వేలకొద్దీ 'ఇటుక లాంటి పలకలు' ఉన్నాయి. మేజర్ ముకుంద్ వరదరాజన్, సిపాయి విక్రమ్ సింగ్ లకు నివాళ్లు తెలుపుతున్నపుడు నా ఒళ్ళు పులకరించి పోయింది" అంటూ పోస్ట్ చేశారు. దీంతో అందరు సాయి పల్లవి గెస్చర్ కి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రెండు పార్టులుగా ఎస్ఎస్ఎంబీ29 బడ్జెట్ తెలిస్తే షాక్





తెలుగు సినిమా స్థాయిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పిన స్టార్ డైరెక్టర్లలో టాప్‌లో ఉంటాడు ఎస్ఎస్ రాజమౌళి. ఈ పాన్ ఇండియా దర్శకుడి కాంపౌండ్ నుంచి వచ్చిన బాహుబలి ఫ్రాంఛైజీ, ఆర్ఆర్ఆర్ ఏ రేంజ్‌లో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాయో తెలిసిందే. ఈ రెండు సినిమాలను ఓవర్‌టేక్ చేస్తూ.. తన రికార్డును తానే అధిగమించే భారీ స్కెచ్ వేసుకొని మహేశ్ బాబు హీరోగా ఎస్-ఎస్ఎంబీ 29తో ముందుకొస్తున్నాడు జక్కన్న. వచ్చే ఏడాది ప్రారంభంలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర అప్‌డేట్ ఇప్పుడు మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. గ్లోబల్ అడ్వెంచరస్ సినిమాగా రాబోతున్న ఈ చిత్రం రూ.1000 కోట్ల బడ్జెట్‌తో రాబోతుంది. రెండు పార్టులుగా తెరకెక్కనుంది. భారత అత్యంత ఖరీదైన సినిమాగా నిలువబోతుంది. జక్కన్న మహేశ్ బాబుతో ఎలాంటి సినిమాను ప్లాన్ చేస్తున్నాడో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఈ సినిమా కోసం మహేశ్‌బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తుండగా.. ఈ ఫొటోలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613